بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 21.03.2025 (Telugu)**

## 23 మార్చి సందర్భంగా హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) విజ్ఞానపూర్వక ఉపదేశాల ఆధారంగా వాగ్దత్త మసీహ్ అవతరణ, పాకిస్తాన్ అహ్మదీయులు, ముస్లిం సమాజం కొరకు దుఆల పిలుపు

**హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.03.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రే) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. ఎల్లుండి 23 మార్చి. అహ్మదియ్యా జమాఅత్ చరిత్రలో 23 మార్చి దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత గలదు. ఎందుకనగా 1889 మార్చి 23వ తేదీన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్ ప్రతిజ్ఞను ప్రారంభించి జమాఅత్ (సంస్థ)ను స్థాపించారు. అల్లాహ్ తఆలా వాగ్దానం మేరకు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం వారి (అ) అవతరణ జరిగెను. అప్పుడు ఇస్లాం నావ మునుగుతుండెను. ఇప్పటికి ధార్మికంగా, రాజకీయంగా, ప్రాపంచికంగా చెప్పుకోలేని పరిస్థితి ఉంది. అనేక ముస్లిం దేశాలు చమురు ఆస్తుల వలన ధనవంతులుగా ఉన్నాయి. అయినను వారి ప్రాముఖ్యత, వైభవం అవిరైంది. కాని వారు (అ) బైఅత్ తీసుకున్నప్పుడు ముస్లింల పరిస్థితిని చూసి వారి (అ) హృదయం రక్త కన్నీరు కారుస్తుండెను. ఇస్లాంపై ప్రత్యేకంగా క్రైస్తవుల ద్వారా వరుసగా దాడులు జరుగుతుండెను. సమాధానిచ్చేవారే లేకుండెను. ముస్లిం ఉలమాలు (పండితులు) భయపడుతుండిరి. లక్షలాది ముస్లింలు క్రైస్తవ మతాన్ని స్వీకరించిరి.

ముస్లింలు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు అల్లాహ్ తఆలా ఆదేశంతో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం గారే నిలబడి, ఇస్లాం రక్షణలో దైవ వీరునిగా తమ వంతు పాత్ర పోషించారు. ఆ కాలంలో ఇస్లాం, ఇస్లాం వ్యవస్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఉపన్యాసాలు, రచనల ద్వారా అపవిత్ర దాడులు చేస్తున్న వారందరికి సమాధానం ఇచ్చారు. ఇదే వ్యాకులత వలన బైఅత్ తీసుకోక ముందే వారు (అ) ఒక పుస్తకం రచించారు. అది బరాహీనె అహ్మదియ్యా పేరున ఖ్యాతి గడించెను. అందులో వారు (అ) శత్రువులు, ఇస్లాం వ్యతిరేకులకు సాటిలేని సమాధానాలు ఇచ్చారు. పవిత్ర ఖుర్‌ఆన్ దైవ శాసనమని, నిరుపమాణ గ్రంథమని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులు, సత్యమూర్తులు, చివరి ప్రవక్త అని రద్దు చేయబడలేని నిదర్శనాలను అందులో వారు (అ) ప్రవేశపెట్టారు. ఈ నిదర్శనాలను రద్దు చేయువారికి సవాలు విసురుతున్నాని వ్రాశారు. ఇందులోని మూడవ భాగం లేదా నాలుగవ భాగం లేదా ఐదవ భాగంను రద్దు చేసిన వ్యక్తికి పది వేల రూపాయల నగదు బహుమతి ఇస్తానని ప్రకటించిరి. అప్పుడు ఇది చాలా పెద్ద బహుమానంగా ఉండెను. ఇస్లాం కూడ ఒక ధర్మమని అప్పుడు ముస్లింలకు ధైర్యం కలిగెను. అప్పటి ఉలమాలు చాలా గొప్పగా ప్రశంసించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చేసిన ఇస్లాం సేవల వలన మాతో బైఅత్ తీసుకోండని ప్రజలు మనవి చేశారు. అప్పుడు వారికి ఆదేశం

లేకుండెను. ఆదేశం అందిన తర్వాత బైఅత్ తీసుకున్నారు. నువ్వే వాగ్దత్త మసీహ్, వాగ్దత్త మహ్దీ అని ప్రకటించమని కూడ అల్లాహ్ తఆలా వారిని ఆదేశించెను. వారు (అ) 1888వ సం॥ డిసంబర్ నెలలో తబ్లీఘ్ (ప్రచారం) పేరున బైఅత్ కొరకు ప్రకటన ముద్రించారు. అందులో ఇట్లుండెను. నువ్వు సంకల్పించినప్పుడు అల్లాహ్ తఆలానే నమ్ముకొనుము. మా సమక్షంలో మా సువార్తవాణి ప్రకారం నావ సిద్ధం చేయుము. నీ హస్తంన బైఅత్ చేసిన ప్రజలు నీతో కాక దేవునితో బైఅత్ చేయుదురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా సంకేతాలను కూడ ప్రదర్శించాడు. వాటిలో సూర్య చంద్ర గ్రహణం ఒక ప్రేత్యక సంకేతం. దాని గురించి దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా మహ్దీ ఆగమన ప్రత్యేక సంకేతంగా నిర్ణీత తేదీలలో గ్రహణం సంభవించును. 1894వ సం॥లో తూర్పులో 1895వ సం॥లో పశ్చిమంలో సంభవించెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సూర్య చంద్ర గ్రహణం రమజాన్‌లోనే సంభవించవలసి ఉండెననే విషయం కూడ ఇచట చెప్పదలచితిని. నిర్ణీత తేదీలలో సంభవించవలసి ఉండెను. భవిష్యత్తులో కూడ సంభవించవచ్చును. కాని వారి (అ) కాలంలో సంభవించిన సూర్య చంద్ర గ్రహణం వారు (అ) ప్రకటన చేసిన తర్వాత సంభవించినందున అది ప్రాముఖ్యతను సంతరించుకొనెను. అల్లాహ్ తఆలాతో వారు (అ) ఒక బహిరంగ మహిమను కోరిరి. దానిని అల్లాహ్ తఆలా ప్రదర్శించెను. గ్రహణం సంభవిస్తున్న ఈ రోజులను కొందరు అహ్మదీయులు సంకేతంగా చెప్పుకుంటారు. అల్లాహ్ తఆలాకే అసలు విషయం తెలుసు. సారాంశమేమనగా సంకేతంగా భావించినను దానికి కొనసాగింపుగా భావించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వారు (అ) 1889 జనవరి 12వ తేదీన "తక్మీలె తబ్లీఘ్" (సంపూర్ణ ప్రచారం) పేరున ఒక కరపత్రంను ముద్రించారు. అందులో పది బైఅత్ నిబంధనలను వ్రాశారు. ఒక అహ్మదీ అగుటకు ఆయా పది నిబంధనలను ఆచరించుట, వాటిని హృదయపూర్వకంగా స్వీకరించుట అనివార్యమనే విషయం మనకు తెలుసు. ఆయా నిబంధనల సారాంశంను హుజూరె అన్వర్ ప్రసావించిన తర్వాత ఇట్లనిరి. ఆయా నిబంధనలను అంగీకరిస్తు అనేక వినమ్రులు బైఅత్ చేశారు. ఇప్పటికి వాటినే ఆమోదిస్తు బైఅత్ చేస్తున్నారు. వాటిని పాటిస్తున్నామా? అని మనం గ్రహించవలెను. జమాఅత్‌లో పెద్ద సంఖ్యలో విధేయులు బైఅత్ చేస్తున్నారు. ప్రాణం, ధనం, సమయం, గౌరవంను త్యాగం చేయుటకు, ధార్మిక వైభవంను స్థాపించుటకు, ప్రపంచవాప్తంగా ఇస్లాం సందేశంను అందించుటకు శక్తిమేర మనస్ఫూర్తిగా కృషి చేయుటకు సిద్ధంగా ఉంటారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనసులో అభిమానం గురించి వారి ఒక పంక్తిలో మనకు ఇట్లు తెలుస్తుంది. ఇట్లనిరి. ముహమ్మద్ అనే పేరుతో ఉన్న ఈ అరబ్బు ప్రవక్తను నేనెప్పుడూ ఆశ్చర్యంతో దర్శిస్తూ వుంటాను. వేల వేల ఆశీస్సులు, శాంతి అతనికి లభించుగాక. ఎంత మహోన్నత పదవి అతనిది ? అతని ఉనికి పొలిమేరలను ఎవ్వడూ కనుగొనలేదు. గంభీరమైన, ప్రగాఢమైన అతని మహిత లక్షణాలను సమగ్రంగా, సందర్శించగలిగే యోగ్యత ఎవ్వరికీ లేదు. అయ్యో! అతని మహోత్తాల పదవికి రాదగినంత గుర్తింపు రాలేదు. ప్రపంచం నుంచి అంతర్ధానమైపోయిన ఏకత ఈ మహావీరుని ప్రయత్నం వల్లనే తిరిగి సాధింపబడినది. అతను దేవున్ని ప్రగాఢంగా ప్రేమించి ఉన్నాడు. అదే విధంగా మానవాళి పట్ల తీవ్రమైన సమవేదన అతని హృదయాన్ని ద్రవీభూతం చేసింది. అందుకే దేవుడు అతని హృదయంలో దాగిన మహోన్నత గుణాలను తెలుసుకొని గతంలోని, భవిష్యత్తులోని ప్రవక్తల కంటే, సర్వజనుల కంటే మహోన్నతుని గావించినాడు. అతని జీవిత కాలంలోనే అతని ఆకాంక్షలను నెరవేర్చినాడు. ప్రతి

శుభానికి చెలిమ అతడే. వారి శుభాన్ని అంగీకరించనిదే ఏదేని శుభంను ప్రకటించుకున్న వ్యక్తి మానవుడు కాక షైతాన్ సంతానమనబడును. ఎందుకనగా ప్రతి శుభానికి మూలం అతన్నే నిర్ణయించబడెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ విషయాలు, మహా ప్రవక్త సల్లం పట్ల ఈ అభిమానం ఉన్నందువల్లనే వారిని అల్లాహ్ తఆలా అవతారునిగా పంపెను. ఈ ప్రేమానురాగం వల్లనే నేను నీకు ఈ పదవి ఇస్తున్నానని అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా నువ్వు మసీహ్, మహ్దీగా ప్రకటించుకొనుము. ఇస్లాం ద్వితీయ ప్రభంజన వాగ్దానంను నేను పూర్తి చేస్తున్నాను. ఈ బాధ్యతను నీకు అప్పగిస్తున్నాను.

అనంతరం వారు (అ) దాని హక్కను చెల్లించారు. ఇలాగే వారు (అ) తమ జమాఅత్‌నకు ఇట్లు ఉపదేశించారు. మసీహ్ మౌఊద్‌కు తోడుగా అనుచరులు (రజి) వంటి ప్రజలు ఉందురు. అల్లాహ్ తఆలా ఆదేశమిట్లు ఉన్నందున మనం బైఅత్ చేసినందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖ్యాతి పెరుగును, ఇస్లాం పేరు ప్రకాశించును. ఇస్లాం సందేశంను ప్రపంచ నలు మూలల వరకు వ్యాపింపజేయవలసి ఉన్నందున మనం అనుచరులు (రజి) వంటి ప్రవర్తనను అలవర్చుకోవలెను. ఇట్లనిరి. మన సంపూర్ణ మార్గదర్శకులైన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు (రజి) తమ దేవుని, ప్రవక్త కొరకు ప్రాణాలను సైతం అర్పించారు. ప్రాణలర్పించుటకు వారిని ప్రోత్సహించినది ఏమిటి! స్వచ్ఛమైన దైవాభిమానపు కిరణం వారి హృదయంలో పడెను. ఏ ప్రవక్తతో పోల్చినా ఇలాంటి ఉదాహరణ ఎన్నటికి లభించదు. ఈ స్థాయి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులది. వారిలో ఉన్న పరస్పర ప్రేమాభిమానాలను తెలుపుతు రెండు వాక్యాలను పలికినారు. స్వర్ణ పర్వతం ఇచ్చినను వారిలో ఉన్న ప్రేమాభిమానాలు ఎన్నటికి ఏర్పడేవి కావు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనతో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అడుగుతున్నారు. మీరు ఇలా ఉన్నారా? అనుచరులు (రజి) తమ ప్రాణం, ధనంను దైవమార్గంలో సమర్పించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనకు ఇంతటి కఠినత్వం లేదు. అనగా యుద్ధాలు సంభవించవు. మనకు కొద్ది గొప్ప త్యాగపు అవకాశం ఇవ్వబడెను. ఇందులో ప్రాణం, ధనం, సమయంను త్యాగం చేయుటకు చేసిన వాగ్దానం కొరకు మనం సిద్ధంగా ఉండవలెను. అనంతరం జమాఅత్‌నకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చేసిన విజ్ఞానపూర్వక కొన్ని ఉపదేశాలను హుజూరె అన్వర్ ప్రస్తావించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించండి. కాని కథలు, సంఘటనల రూపంలో కాదు. మరొక చోట ఇట్లనిరి. ప్రజలు ఎంతో మధుర స్వరంతో పవిత్ర ఖుర్‌ఆన్ పఠిస్తారు. కాని అది కంఠం నుండి క్రిందికి దిగదు. పవిత్ర ఖుర్‌ఆన్ రెండవ పేరు జిక్ర్ (జ్ఞాపకం) గలదు. అనగా మానవుని లోపల దాగి ఉన్న, విస్మరింపునకు గురైన సత్యాలను గుర్తు చేయడానికి అది వచ్చెను. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ కాలంలో కూడ జిక్ర్ గానే ఉంది. దీనిని నేర్పించుటకు ఒక బోధకుడు ఆకాశం నుండి వచ్చెను. అతడు وَّاٰخَرِيۡنَ مِنۡهُمۡ (అనగా వీరు గాక, వీరితో ఇంత వరకు కలియని మరొక జాతిలో కూడ అతడు ఇతనిని పంపును.) రూపంలో నేడు అందుబాటులో గలడు. మన వ్యతిరేకులు మనకు మాత్రమే వ్యతిరేకులు కారు వీరు దేవుని వాగ్దానాలను కూడ గౌరవించడం లేదు. వీరి కంఠం కంటే క్రిందికి పవిత్ర ఖుర్‌ఆన్ దిగదు. ఉపదేశకుని ఉపదేశాన్ని కూడ వినరు. సహనం, సత్యాలోచనతో వ్యవహరించమని దేవుడు సూచిస్తున్నాడు. కాని వీరు మాత్రం కేవలం వ్యతిరేకిస్తున్నారు. నేడు ప్రజలకు జీవితం ప్రసాదించే ధర్మం ఇస్లాం తప్ప మరొకటి లేదు. మనకు అర్థమైనా కాకున్నా దేవుడు ఈ పని కొరకు వసతులను కల్పిస్తాడు.

గత కాలంలో అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసి

కాంతిని పంపెను. ఈ కాలంలో దేవుడు నన్ను పంపాడు. మీరు నన్ను నమ్మినా నమ్మకున్నా నన్ను దేవుడు పంపాడు. ఈ చివరి కాలంలో వాగ్దత్త మసీహ్ చేతుల మీదుగా ఇస్లాం ద్వితీయ ప్రచారం జరుగునని దేవుడు ఆశించెను. అందుకే అతనికి "కాసిరె సలీబ్" (శిలువను ఓడించువాడు) అనే బిరుదు ఇచ్చెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. దేవుడు హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ)ను పంపినప్పుడు ఇంతకుముందెన్నడు లేని విధంగా ఈ క్రైస్తవ పీడనముండెను. ఈ పీడన కాలంలో దేవుని ప్రకోపం కాసిరె సలీబ్‌ను పంపాలని సంకల్పించెను. అందుకే అతడు వాగ్దత్త మసీహ్‌ని పంపెను. వాగ్దత్త మసీహ్ పనిని ముందుకు కొనసాగించుట నేడు ఈ జమాఅత్ కర్తవ్యం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాం, పవిత్ర ఖుర్‌ఆన్‌పై అగుతున్న విమర్శలకు నిదర్శనాలతో కూడిన సమాధానాలు ఇవ్వవలెను, ఈ పీడనంను అంతం చేయవలెను. వాగ్దత్త మసీహ్ సత్యం ప్రపంచంలో వ్యాపించాలని దేవుని వాగ్దానం ఉండెను. తప్పక వ్యాపించును. మనవారు లేదా ఇతరులు వ్యతిరేకించడంతో ఎలాంటి ప్రభావం పడదు.

మేము ఇస్లాం సూత్రాలన్నిటిని పాటిస్తున్నాము. అయినను ఈ వాగ్దత్త మసీహ్ ఎందుకు వచ్చాడు? అని ప్రజలంటారు. స్వయంగా హుజూర్ (అ) ఇట్లు దీనికి సమాధానమిచ్చారు. సత్కర్మలు చేసినను సత్ఫలితాలు ఎందుకు రావడం లేదు. వీరి కర్మలు, సత్కర్మల రూపంలో లేవు. కేవలం పొట్టు మాదిరిగా ఉన్నాయి. వాటిలో గూదం లేదు. మేము క్షీణతలో ఉన్నాము, మాకు సహకరించుటకు ఒక సంస్కర్త రావలెనని ముస్లింలు స్వయంగా నేడు అంగీకరిస్తున్నారు. వారు (అ) ఇట్లనిరి. ఈ వ్యతిరేకులు కూడ మన నౌకర్లు, జీతగాల్లే. వ్యతిరేక విధానంలోనైనా సరే ఒక విధంగా మన సందేశాన్ని వీరు ప్రపంచానికి అందిస్తున్నారు. దుకాణం తెరిచాడని నన్ను అంటుంటారు. దీనిని సరిదిద్దుకోవలెను. మా దగ్గర ధార్మిక దుకాణమున్నది. ధర్మంను దురాచారాల నుండి రక్షించుట, ఇస్లాంతో పాటు ఇతర మతాల వాస్తవికతను బహిర్గతం చేయుట మా కర్తవ్యం. దేవుడు కరుణగా పవిత్ర ఖుర్‌ఆన్, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పంపాడు. రమజాన్ రోజులలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుట, అర్థం చేసుకొనుట, ఇస్లామీ బోధనలను ఆచరించుట, ఇంకా ఇస్లాం సందేశాన్ని ప్రపంచంలో అధికాధికంగా అందించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం లక్ష్యంను పూర్తి చేయుటకు మనం ప్రయత్నించవలెను.

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆలకు పిలుపు ఇవ్వదచితిని. వారి పిరిస్థితులను అల్లాహ్ తఆలా సులభతరం చేయుగాక! ప్రస్తుతం విరోధులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వారికి లభిస్తున్న ప్రతి సాకుతో అన్ని విధాలుగా ఇబ్బంది కలిగించుటకు కృషి చేస్తున్నారు. అహ్మదీయులకు నష్టం కలిగించుటయే వారి ఉద్దేశం. అల్లాహ్ తఆలా అహ్మదీయులందరిని రక్షించుగాక! సాధారణంగా ముస్లిం సమాజం కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారికి కూడ సద్బుద్ధి ప్రసాదించుగాక! వారి పరిస్థితులను చక్కదిద్దుగాక!, వారిని కరుణించుగాక! మధ్య తూర్పు ముస్లింలపై మరల దౌర్జన్యం మొదలైనది. వారిని కూడ అల్లాహ్ తఆలా ఈ దౌర్జన్యం నుండి రక్షిస్తు, వారిని కరుణించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔